తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

శనివారం

11 అక్టోబర్ 2025

పేజీలు : 08

Follow :

## బోడుప్పల్ కార్పొరేషన్‌కు బీఆర్ఎస్

# ఏం చేసిందో చర్చకు సిద్ధమా..?

- కొబ్బరికాయలు కొట్టడం తప్ప నిధులేమైన తెచ్చారా?
- ఆరు నెలల్లోనే ఆశించిన అభివృద్ధి చేశాం
- అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

**బోడుప్పల్ (జనంసాక్షి) :** బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధిలో బీఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి మల్లారెడ్డి చేసిన కృషి ఎంటో బహిరంగ చర్చకు సిద్ధం కావాలని బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. శుక్రవారం బోడుప్పల్ కార్పొరేషన్ బంగారు మైసమ్మ ఆలయం నుండి చెంగిచెర్ల వరకు రూ.10 కోట్ల హెచ్ఎండీఏ నిధులతో నిర్మించతలపెట్టిన రొడ్డు విస్తరణ పనుల ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ బోడుప్పల్ కార్పొరేషన్‌లో నాలుగున్నర సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ బోడుప్పల్‌ను భ్రష్టు పట్టించిందని అన్నారు. మైకుల ముందు అలోచన లేకుండా ఆవేశంతో మాట్లాడే మల్లారెడ్డి బోడుప్పల్ అభివృద్ధికి ఎన్ని నిధులు తెచ్చాడో బహిరంగంగా చెప్పే దైర్యం ఉందా అని సవాలు విసిరారు.ఆయన మంత్రిగా ఉన్న కాలంలో కేవలం బోడుప్పల్ కార్పొరేషన్ నిధులపై పెత్తనం చేసిండే తప్పా ఏనాడైనా తన ఎమ్మెల్యే నిధుల నుండి ఒక్క రూపయి తెచ్చిండా అని ప్రశ్నించారు.మాజీ మంత్రి మల్లారెడ్డి కొబ్బరి కాయలు కొట్టడం తప్ప ఏ రోజు అభివృద్ధి చేయలేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు,మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ల సహకారంతో అనేక పార్కులు,రోడ్లను, చెరువులను అభివృద్ధి చేశామని తెలిపారు. బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ గా కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అరు నెలలు అధికారంలో ఉన్న కాలంలో జరిగిన అభివృద్ధి, గత నాలుగున్నర సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలు నిత్యం గమనిస్తున్నారని ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ నాయకులు డ్రామలు అపి అభివృద్ధికి సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కొత్త చంద్ర గౌడ్, సుమన్ నాయక్,నాయకులు కొత్త ప్రభాకర్ గౌడ్,బొమ్మకు శ్రీనివాస్,పక్కర్ హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.








## ఎస్‌సిఎస్‌సి నేతృత్వంలో వైభవంగా ట్రాఫిక్ మార్చల్స్ వార్షికోత్సవం వేడుకలు



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 10 (జనంసాక్షి) :** సైబరాబాద్ పోలీస్ విభాగం మరియు సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్ సి ఎస్ సి) సంయుక్త ఆధ్వర్యంలో నగరంలో ట్రాఫిక్ నియంత్రణ నిమిత్తం ట్రాఫిక్ మార్షల్ వ్యవస్థను ఏర్పాటు చేసి సంవత్సర కాలం గడిచిపోయినందున శుక్రవారం ఎంతో వైభవంగా వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ట్రాఫిక్ మార్షల్స్ ను ఎస్ సి ఎస్ సి సంస్థ ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ట్రాఫిక్ విభాగం జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్ మాట్లాడుతూ ట్రాఫిక్ మార్షల్ విధుల పట్ల కనబరుస్తున్న అంకిత భావాన్ని కొనియాడారు. మునుముందు ట్రాఫిక్ మార్షల్స్ సేవలను మరింతగా విస్తరించి ట్రాఫిక్ నియంత్రణ విషయంలో అద్భుత ప్రగతిని సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్ సి ఎస్ సి సంయుక్త కార్యదర్శి రాజేష్ బాలరాజు మాట్లాడుతూ ట్రాఫిక్ మార్షల్ వ్యవస్థకు హితోధికంగా తోడ్పాటునందిస్తున్న రహేజా గ్రూప్, సత్వావా గ్రూప్, శరత్ సిటీ మాల్, దివ్యశ్రీ, వంశి రామ్, అమెజాన్, విప్రో, ఎలికో, ఐసిఐసిఐ బ్యాంక్ సంస్థలతోపాటు వివిధ కళాశాలలు, పాఠశాలల యాజమాన్యాలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎస్ సి ఎస్ సి సీఈవో నవీద్ ఆలం ఖాన్ మాట్లాడుతూ ఐటీ కారిడార్ తో పాటు వివిధ కీలకమైన జంక్షన్ లలో ఎంతో బాధ్యతాయుతంగా తమ విధులను నిర్వర్తిస్తూ ట్రాఫిక్ మార్సల్స్ ట్రాఫిక్ నియంత్రణను కొనసాగించడం గొప్ప పరిణామమని అభివర్ణించారు. ఇందులో భాగంగా హెల్మెట్లను, యుటిలిటీ కిట్స్ ను శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ప్రతినిధులు ట్రాఫిక్ మార్చుల్స్ కి అందజేయడం జరిగింది.

## గ్రూప్ 1 విజేతను సన్మానించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్



**కాప్రా, అక్టోబర్ 10 (జనంసాక్షి) :** చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రీపురం నాగార్జున కాలనీకి చెందిన దరవత్ సబితా ఇటీవల విడుదలైన గ్రూప్ 1 ఫలితాల్లో 303 ర్యాంక్ సాధించి డీస్పీగా ఎంపికయ్యారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఏఎస్‌రావునగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి ధరవత్ ఇంటికి వెళ్లి దరవత్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివి గ్రూప్ 1 ఫలితాల్లో డీస్పీగా నియమితులైన ధరవత్‌ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఈమె విజయం బంజారా జాతికే గర్వకారణం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమశేఖర్ రెడ్డి, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై దృష్టి సారించండి

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్ (జనంసాక్షి)**

షాద్‌నగర్ పట్టణ మున్సిపాలిటీ పరిధిని పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాల రూపకల్పనతో పూర్తి చేయాలని దీనికి సంబంధించి ఎన్ని నిధులైన ప్రభుత్వం వెచ్చించడానికి సిద్ధంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. శుక్రవారం షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి తదితర మున్సిపల్ అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎండిఏ నిధుల ద్వారా 10 కోట్ల రూపాయలతో మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కొత్త కాలనీలు తదితర ప్రాంతాలలో అభివృద్ధి పనులు వేగవంతంగా చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. మున్సిపల్ పరిధిలోని నూతన కాలనీలకు సిసి రోడ్లు డ్రైనేజీకి సంబంధించిన పనులతో పాటు విద్యుత్ తదితర అంశాల విషయంలో ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. హెచ్ఎండిఏ నిధులు 10 కోట్ల రూపాయలు ద్వారా కొత్త కాలనీలలో అవసరమైన మేరకు చర్యలు చేపట్టి



అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి ఎన్నో కోట్ల రూపాయలు వెచ్చిస్తుందని అనేక దశలవారీగా నిధులను విడుదల చేసి పట్టణ ప్రగతికి కృషి చేస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీలో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు మౌలిక సదుపాయాల విషయంలో ఎలాంటి అవంతరాలు ఇబ్బందులు తల్లితండ్రు తమ శక్తివంతన లేకుండా సిబ్బంది సహకారంతో పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు.

ఎమ్మెల్యే ఆదేశాలను పాటిస్తూ కొత్త కాలనీలలో కూడా అభివృద్ధిపై దృష్టి పెడతామని అక్కడ తీసుకోవాల్సిన చర్యలను త్వరలోనే అధికారులు చేపడతారని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితరులు ఉన్నారు.

## ఉప్పల్లో మాజీ నక్సలైట్ల స్థలాలు కబ్జా..

### ఆందోళన



**ఉప్పల్ అక్టోబర్ 10 (జనంసాక్షి):** ఉప్పల్ హైకోర్టు కాలనీ సమీపంలో మాజీ నక్సలైట్లకు కేటాయించిన వెయ్యి గజాల స్థలాలను చిలుకానగర్ కార్పొరేటర్ భర్త బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అక్రమంగా కబ్జా చేశారని బాధితులు ఆరోపించారు. తాము నక్సలైట్లుగా పేదల హక్కుల కోసం పోరాడినా ఇప్పుడు మోసపోతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు



**కేశంపేట, అక్టోబర్ 10 (జనంసాక్షి) :** మండల పరిధిలోని భోధునం పల్లి గ్రామంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ నీల లావణ్య పాండు తన సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకంగా ఉపయోగపడతాయని లావణ్య పాండు అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ యెన్నం లింగారెడ్డి, పోలీస్ కానిస్టేబుల్ అశోక్ రెడ్డి, గ్రామస్తులు చాకలి మల్లేష్ , మహేష్, శ్రీకాంత్, రవీందర్ రెడ్డి, సాయిలు, యాదయ్య, నరసింహా, కృష్ణయ్య, నరసింహా పాల్గొన్నారు.

## ఓయూ ఎల్‌ఎల్‌ఎం పరీక్ష తేదీలు కరారు

**ఓయూ అక్టోబర్ 10 (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎల్. ఎల్.ఎమ్ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ శశికాంత్ తెలిపారు. ఎల్‌ఎల్‌ఎంటు నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ లను బ్యాక్లాగ్ పరీక్షలను ఈనెల 13వ తేదీ నుంచి నిర్వహించునున్నట్లు చెప్పారు. WWW.osmania.ac.in లో చూసుకోవచ్చని సూచించారు.

## వడివడిగా సాగుతున్న సత్యనగర్ కమిటీ హాల్ పనులు

- పనులు పరిశీలించిన రజిత పరమేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ అక్టోబర్ 10 (జనంసాక్షి):** ఉప్పల్‌లోని న్యూ శాంతినగర్ బస్తీలో రూ. 20లక్షలతో చేపడుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను వేగంగా సాగుతున్నాయి. ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి శుక్రవారం పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్ కుమార్ ,లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవిరెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి,సత్యనగర్ కాలనీ అధ్యక్షులు కాటపల్లి విజయకుమార్,ఉపాధ్యక్షులు కుశంగళ సతీష్ కుమార్,సుదర్శన్ శివ కుమార్, పోగుల ఎల్లారెడ్డి, పోగుల సంజీవ్ రెడ్డి, రాజు, కాసోజు సత్యనారాయణ, కృష్ణ మోహన్,నర్సింహా రెడ్డి, ఓంప్రకాష్, లింగయ్య, వెంకటేష్ సెట్, జనగాం రామకృష్ణ, అలుగుల అనీల్ కుమార్,ఈగ రాజేష్ ముదిరాజ్,ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, నాయక్,పాల్గొన్నారు.



## మత విద్వేషంలో బాగమే సిజేఐ గవాయ్ పై దాడి

- ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు ఎం.డి.పాషామియా

**జవహర్ నగర్ అక్టోబర్ 10 (జనంసాక్షి):** దేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తిపై సోమవారం రోజున 71 సంవత్సరాల సీనియర్ సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిశోర్ అనే వ్యక్తి జరిపిన అవమానకరమైన దాడిని జవహర్ నగర్ ముస్లిం కమిటీ అధ్యక్షులు మహ్మద్ పాషామియా తీవ్రంగా ఖండించారు. మత విద్వేషంలో బాగంగా జరిగిన ఇలాంటి దుర్మార్గమైన, అప్రజాస్వామిక మతతత్వ వాదుల దాడులను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించి, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవల్సిన అవసరం ఉందని శుక్రవారం రోజు నిర్వహించిన ముస్లిం కమిటీ సమావేశంలో పాషామియా విజ్ఞప్తి చేశారు.జవహర్ నగర్ దేవేందర్ నగర్ లో రాకేష్ కిశోర్ తన కాలి బూటును తీసి సిజేఐ గవాయ్ పై విసిరివేయడాన్ని నిరసిస్తూ ముస్లిం కమిటీ సభ్యుడు మహ్మద్ శోహెల్ అధ్యక్షతన ఖండన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూనేత షేక్ షావలి, దక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య మహ్మద్ రషీద్ హాజరై, దేశ అత్యున్నత రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడిగా ప్రకటించారు. ఖజురహో విష్ణు విగ్రహం కేసుకు సంభందించిన విషయంలో న్యాయ మూర్తిపై షూ విసరడం అంటేనే? భారత



రాజ్యంగంపై సనాతన ధర్మం పేరిట మనువాద ఉన్మాద చర్యను ఉగ్రవాదులు జరిపే చర్యలు కంటే చాల ప్రమాద కరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కుల, మతోన్మాదులైన రాకేష్ కిశోర్ లాంటి మూర్ఖులను కఠినంగా శిక్షించేలని తగిన చర్యలు చేపట్టాలని బీజేపీ నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి టి.కాలేషా, సైయద్, సైయద్ మూబషీర్(అబ్బు), ఏండి గౌస్, సలాఉద్దీన్, మోహిద్, జమాల్, అబ్జల్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చే 'ఇందిరమ్మ క్యాంటీన్'






- కూకట్‌పల్లిలో కాంగ్రెస్ నేతల పరిశీలన
- భోజన నాణ్యతపై సంతృప్తి

**కూకట్‌పల్లి, అక్టోబర్ 10 (జనంసాక్షి):** పేదల ఆకలి తీర్చాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పునఃప్రారంభించిన ఇందిరమ్మ క్యాంటీన్ లో ఆహార నాణ్యతను కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పరిశీలించారు. మాజీ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నేతలు క్యాంటీన్‌లో భోజనం చేసి, ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. పప్పు, కర్రి, పచ్చడి రుచిగా ఉన్నాయని, ఇంత తక్కువ ధరలో ఇంత మంచి భోజనం లభించడం సంతోషకరమని ప్రజలు తెలిపారు. ప్రస్తుతం క్యాంటీన్‌లో రూ.5కే మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. ఒక భోజనం మొత్తం వ్యయం రూ.29.83 కాగా, అందులో రూ.24.83ను జీహెచ్‌ఎంసీ సబ్సిడీగా భరిస్తోంది. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ ు "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల సంక్షేమం, ఆకలి తీర్చాలనే సంకల్పంతో ఇందిరమ్మ క్యాంటీన్లను పునరుద్ధరించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల పక్షానే నిలుస్తుంది అని అన్నారు. నేతలు త్వరలోనే ఉదయం 7.00 నుంచి 9.30 గంటల వరకు రూ.5కే టిఫిన్ సేవలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ నాయుడు, తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్‌పుత్, మేకల మైకల్, ఏఎంసీ డైరెక్టర్ ఫణీంద్ర, రాజేష్ గౌడ్, కృష్ణారెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం



**హయత్ నగర్, అక్టోబర్ 10 (జనంసాక్షి):** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో విద్యాశాఖ ఆధ్వర్యం లో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల సాంస్కృతిక విభాగం కో ఆర్డినేటర్, మహిళా సాధికారికత విభాగం కో ఆర్డినేటర్ డాక్టర్ అపర్ణ చతుర్వేది ఆధ్వర్యం లోమానసిక ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో (యు అండ్ మీ ) మీరు నేను సైకాలజీ కన్సల్టేషన్ సర్వీసెస్ డాక్టర్ సుమ, కవిత లు వక్తలు గా పాల్గొని, మాట్లాడుతూ యుక్త వయసులో కారణం లేని కోపం, తీవ్ర ఆందోళన, భయం, ఆకలి లో మార్పు, అందరికీ దూరంగా ఉండడం, జ్ఞాపక శక్తి తగ్గడం వీటిని ఎలా నియంత్రించాలి అనే విషయాల పట్ల విద్యార్థు లకు వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఇందిరా మాట్లాడుతూ విద్యార్థులు మీ లక్ష్యాలను చేధించాలని, ఆలోచనలను నియంత్రించుకోవాలని వారు అన్నారు.

## నాగటి నారాయణ ఆశయాలను కోనసాగిద్దాం

- యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఘన నివాళి

**షాద్ నగర్ (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పూర్వపు రాష్ట్ర అధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శి గా పని చేసిన నాగటి నారాయణ మూడో వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో యూటీఎఫ్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈసందర్భంగా యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి నర్సింలుగౌడ్ మాట్లాడుతూ బాల కార్మికుడిగా జీవితం ప్రారంభించి పేదరికాన్ని జయించి ఉపాధ్యాయుడిగా పేద విద్యార్థులకు విద్యను అందించడంతో పాటు ఉపాధ్యా యుల సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ఉపాధ్యా యురంగ సమస్యలను పరిష్కరించడంలో విశేష కృషి అందించారని ఆయన ఆశ యాలను కొనసాగించాలని అన్నారు ఈకార్యక్రమంలో యుటిఎఫ్ ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి బిజిలి సత్యం సీనియర్ నాయకులు బిశ్వ కృష్ణయ్య వలిగే కృష్ణ సురేందర్ నర్సింలు శ్రీనివాసులు పాల్గొన్నారు...



# కీటక నియంత్రణ పరికరాలపై రైతులకు అవగాహన

**కొడంగల్,అక్టోబర్ 10 (జనంసాక్షి):** ప్రతి రైతు తమ పొలాల్లో స్టిక్కీ ట్రాప్స్ (జిగురు అట్టలు) మరియు ఫెరోమోన్ ట్రాప్స్‌ను ఉపయోగించడం ద్వారా కీటకాల దాడులను ముందుగానే గుర్తించవచ్చు  అని మండల వ్యవసాయ అధికారి  తులసి అన్నారు.కొడంగల్ మండలం ఉడిమేశ్వరం గ్రామములో శుక్రవారం పంటల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు.మండల వ్యవసాయ అధికారి శ్రీమతి జి. తులసి, వ్యవసాయ విస్తరణ అధికారి ఐజాక్ హెరాల్డ్ ,రైతులు శ్రీనివాస్, మోహన్, మోహన్ రెడ్డి, రాములు, శ్రీకాంత్ లతో కలిసి పత్తి, కంది , వరి పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా అధికా రులు మాట్లాడుతూ ఈ పరికరాల వినియోగం వల్ల పురుగుమందులపై రైతులు చేస్తున్న ఖర్చు తగ్గుతుంది. ఇది కేవలం ఆర్థిక లాభమే కాదు, పర్యావరణానికి మేలు చేసే చర్య కూడా అని తెలిపారు. అధికారులు రైతులకు ఈ పరికరాల వినియోగంపై క్రింది అంశాల్లో అవగాహన కల్పించారు.

**రైతులకు లాభాలు** :  కీటక దాడులను ముందుగానే గుర్తింపు.రసాయన పురుగుమందుల వినియోగం తగ్గింపు.వ్యయ నియంత్రణ –  ఖర్చు తగ్గించి లాభం పొందే అవకాశం,పర్యావరణ పరిరక్షణ – మట్టిలో ఆరోగ్యం మెరుగుదల,పంట దిగుబడి , నాణ్యత పెంపు. పురుగుమందులు అవసరం



ఉన్నప్పుడు మాత్రమే వాడాలి. మితంగా వాడటంతో పంటల నాణ్యత పెరుగుతుంది, ఆరోగ్యానికి హాని లేకుండా ఉంటుంది అని అంతేకాక, ప్రతి 1 ఎకరాకు కనీసం 5 స్టిక్కీ ట్రాప్స్ మరియు 4 ఫెరోమోన్ ట్రాప్స్ ఏర్పాటు చేయాలని అధికారులు రైతులకు సూచించారు.

# ఓటు వేసేందుకు అంగీకరించిన ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డులు

- **జిహెచ్ఎంసి కమిషనర్ , జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్**

**హైదరాబాద్ సిటీ, అక్టోబర్ 10 (జనంసాక్షి):** నవంబర్ 11వ తేదీన జరగనున్న జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక పోలింగ్ లో ఓటు హక్కు విని యోగించుకోవడానికి ఓటరు జాబితలో పేరుండి ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) కాకుండా 12 ప్రత్యామ్నాయ ఫోటో ఐడిలలో దేనినైనా  ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి ఓటరు తమ ఓటు హక్కును వినియోగిం చుకోవ చ్చునని జిహెచ్ఎంసి కమిషనర్ , జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ తెలిపారు.ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. ఆధార్, ఉపాధిహామీ జాబ్ కార్డు, బ్యాంకు, తపాల కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మికశాఖ జారీచేసిన ఆరోగ్యబీమా స్మార్ట్ కార్డు లేదా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్ఎఐ) కింద రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా(ఆర్ జి ఐ) జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్‌పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్‌యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు (యూడీఐడీ)లు కలిగి ఉండాలనీ జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు.ఓటరు జాబితాలో పేరు ఉండి ఓటరు గుర్తింపు కార్డు లేకున్నా ఈ 12 ఫోటో కార్డులో ఏ గుర్తింపుకార్డు ఉన్నఓటు వేయవ చ్చునని జిహెచ్ఎంసి కమిషనర్ , జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వి కర్ణన్ తెలిపారు.




# విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై సామాజిక మాధ్యమాల ప్రభావం అనే అంశంపై రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీ

- **విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై అవగాహన అవసరం**
- **ప్రిన్సిపల్ డాక్టర్.బి.శ్రీనివాస్ రెడ్డి**

**కొడంగల్,అక్టోబర్ 10 (జనంసాక్షి):** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని  ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లో మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని వృక్షశాస్త్ర విభాగం మరియు 'యూ అండ్ మీ' సంస్థ సంయుక్తంగా నిర్వహించాయి.ఈ సందర్భంగా విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై సామాజిక మాధ్యమాల ప్రభావం అనే అంశంపై రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీ నిర్వహించబడింది. ఈ పోటీలో ఉత్తమ వ్యాసాలకు రాష్ట్ర స్థాయిలో బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ప్రధాన అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యము కూడా సమానంగా ముఖ్యం. ప్రస్తుతం సామాజిక మాధ్యమాల ప్రభావం వల్ల విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ కోల్పోతున్నారు. వాటికి కొంత దూరంగా ఉండటం ద్వారా వారు తమ లక్ష్యాలపై దృష్టి కేంద్రీకరించవచ్చు. సానుకూల దృక్పథంతో ముందడుగు వేస్తే, విద్యార్థులు నిశ్చితంగా విజయం సాధించగలరు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. రఫియా ఖానం, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ శ్రీ టి. రాంబాబు, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గాజుల రామారం మహాదేవపురంలో పార్కు స్థలాలపై హైడ్రా పంజా




**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 10 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ పరిధిలోని మహాదేవపురంలో హైడ్రా కబ్జాలకు గురైన పార్కు స్థలాల పై పంజా విసిరింది. సర్వే నెంబర్ 303, 306, 307, 308 సర్వే నెంబర్లలో గల మహాదేవపురం లేవట్లో పార్కులు కబ్జాకు గురయ్యాయి. కబ్జా అయినా కొన్ని పార్కు స్థలాలలో కొందరు స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని ఉంటుండగా మరికొన్ని పార్కు స్థలాలు ప్లాట్లుగా విభజించి అమ్ముకున్నప్పటికీ ఖాళీగానే ఉన్నాయి. ఖాళీగా ఉన్న పార్కు స్థలాలను హైడ్రా సిబ్బంది శుక్రవారం ఫినిషింగ్ ఏర్పాటు చేసి పార్కు కు సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేశారు.

**బాధితుల ఆందోళన...**

తమకు ఇట్టి స్థలము పార్కు సంబంధించిందని తెలియదని వాపోతున్నారు. ఒకవేళ పార్కుకు సంబంధించిన స్థలం అయితే తమకు ఎలా రిజిస్ట్రేషన్ చేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు చూపించిన లింక్ డాక్యుమెంట్లలో ఎక్కడ కూడా పార్కు స్థలంగా పేర్కొన్న దాఖలాలు లేవని వారు వాపోతున్నారు.

# తల్లిని కొట్టిన కొడుకు.. వీడియో వైరల్ ఆత్మహత్య



**ఉప్పల్ అక్టోబర్ 10 (జనంసాక్షి):** ఉప్పల్ బీజేపీ నాయకుడు రెవల్లి రాజు, కుటుంబ కలహాల నేపథ్యంలో తల్లితో గొడవపడి, ఆమెను కొట్టిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మనస్తాపానికి గురయ్యాడు. ఈ ఘటనతో తీవ్ర మానసిక క్షోభకు గురైన ఆయన, తనను ఎందుకు కొట్టాల్సి వచ్చిందో వివరిస్తూ, తన పరువు తీసేలా వీడియో వైరల్ చేయడంపై ఆవేదన వ్యక్తం చేస్తూ సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. అనంతరం బీబీనగర్ పెద్ద చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన బీబీనగర్ లో చోటుచేసుకుంది. ఉప్పల్ కు చెందిన బిజెపి నాయకుడు.

# రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు అక్టోబర్ 10(జనంసాక్షి):** పట్టణ శివారులో బైపాస్ రోడ్డు నిర్మాణంలో భూమి కోల్పోయిన రైతులకు నష్ట పరిహారంగా 25 కోట్ల రూపాయల జీ.ఓ మంజూరు చేయాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్ (ఐఎఎస్) ని కలిసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కోరారు.ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించి, అతి త్వరలో జీ.ఓ జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ తదితరులు ఉన్నారు.

# మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనసన్మానం



**యాచారం, అక్టోబర్ 10 (జనంసాక్షి):**  ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారని యాచారం మండల విద్యాధికారి పాండురంగారెడ్డి అన్నారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 32 మంది ప్రతిభావం తులైన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ఎంఈఓ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక భూమిక పోషిస్తున్నారని వారి కృషి వల్లే విద్యార్థుల భవిష్యత్తు బలపడుతుందని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తమ పాఠశాల స్థాయిలో విద్యా నాణ్యత పెంపొందించడానికి కృషి చేయాలని ఈ అవార్డు వారిలో మరింత బాధ్యతను పెంచి విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఉపాధ్యా యులకు ప్రశంసాపత్రాలు మరియు మెమొంటోలు అంద జేశారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహ , ఉదయశ్రీ , శోభా దేవి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తిరుమలేష్ గౌడ్ , యాదగిరి , అంజయ్య , ధనరాజ్ , బాలకృష్ణ ,  మల్లేష్ , వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బండి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు

**ఫతేనగర్, అక్టోబర్ 10(జనంసాక్షి):** ఫతేనగర్ డివిజన్‌లోని శివాలయంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకుడు నరసింహ ఆధ్వర్యంలో దత్తాత్రేయ హోమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్  ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. హోమక్రతువులో పాల్గొని భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్  మాట్లాడుతూ మహాదేవుడు, దత్తాత్రేయ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, వరహాల స్వామి, మధురి రామ్, అరుణ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలి




**నస్పూర్ (జనంసాక్షి):** నస్పూర్ పట్టణం లోని విలువైన ప్రభుత్వ భూములను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కబ్జాలకు పాల్పడుతున్నారని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు శుక్రవారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబిఆర్ఎస్ హయాంలో నస్పూర్ పట్టణం ఎంతగానో అభివృద్ధి జరిగిందని,ప్రభుత్వ భూములను ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించడం జరిగిందని అలాంటి ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా అధికారులు స్పందించి కాపాడాలని డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్ల కోసం వచ్చినప్పుడు బాకీ కార్డులను వాళ్లకు చూపించి రావలసిన హామీని ఇవ్వాలని డిమాండ్ చేయాలని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను మోసం చేసినందుకు కాంగ్రెస్ పార్టీ ని ఓటు రూపంతో శిక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నడిపెల్లి విజిత్ రావు,అక్కూరి సుబ్బయ్య,టిబిజికెఎస్ ప్రధానకార్యదర్శి కే.సురేందర్ రెడ్డి నాయకులు మేరుగు పవన్ కుమార్,వంగ తిరుపతి,బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు అన్యాయం చేస్తే సహించం



**బెల్లంపల్లి, అక్టోబర్ 10, (జనంసాక్షి)**బీసీలకు అన్యాయం చేస్తే సహించం అని బీసీ నాయకులు అన్నారు. బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల విషయంలో స్టే విధించడం దారుణం అన్నారు. బీసీలకు జరిగిన అన్యాయంపై అన్ని రాజకీయ పక్షాలు కలిసి రావాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల విషయంలో ప్రతి రాజకీయ పార్టీ సహకరించాలని తీర్మానించారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయురాలు ఎర్ర సువర్ణ మాట్లాడుతూ బీసీల న్యాయ పరమైన డిమాండ్ 42% రిజర్వేషన్లను ప్రతి రాజకీయ పార్టీ సహకరించాలని కోరారు. మేమెంతో మాకంత అనే నినాదంతో బీసీలంతాఏకం కావాలన్నారు. బీసీల హక్కుల పరిరక్షణే మన ధ్యేయంగా బీసీలంతా కలిసి రావాలన్నారు. మేము ఏ రాజకీయ పార్టీక గాని, ఏ వర్గానికి గాని, ఏ కులానికి గాని వ్యతిరేకం కాదు. మా హక్కుల కోసం పోరాటం చేస్తూనే ఉంటాం అన్నారు. అనంతరం మద్దెర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 42% రిజర్వేషన్ల విషయంలో ప్రతి రాజకీయ పార్టీ సహక రించాలని, రాబోయే ఎన్నికల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలకు రిజర్వేషన్లు కల్పించాన్నారు. ఈ సమావేశంలో వేల్పుల రాజేందర్, గైని శంకర్, తొంగల శ్రీనివాస్, ఆంగల రాజేశం, పి నర్సింహులు, ఎ శివకుమార్ పాల్గొన్నారు.

## ఏరియా ఆస్పత్రిలో సౌకర్యాలు కల్పించాలి

### హెచ్ఎంఎస్ డిమాండ్




**బెల్లంపల్లి, అక్టోబర్ 10, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం హెచ్ఎంఎస్ నాయకులు వైద్య అధికారి పాండురంగాచారికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రసిడెంట్ పతెం రాజబాబు మాట్లాడుతూ బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిలో సరిపడా వైద్యులు, స్టాప్ నర్సులను, వార్డు బాయ్స్, ల్యాబ్ టెక్నిషన్స్ నియమించాలన్నారు. మేల్, ఫీమేల్ వార్డుల ను పునప్రారంబించాలన్నారు. ఫార్మా మెడికల్ స్టోర్స్ లో సరిపడా మ్యాన్ పవర్ నియమించాలన్నారు. గోలేటి డిస్పెన్సరీలో పనిచేస్తున్న నర్సులను అక్కడే విధులు నిర్వహిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సింగరేణిలో గుర్తింపు ఎన్నికల్లో గెలిచినా ఏఐటీయూసీ హాస్పిటల్స్ ను కార్పొరేట్ హాస్పిటల్స్ గా మారుస్తాం అని హామీ ఇచ్చి విస్మరించారని అన్నారు. కార్మికులకు మెడికల్ బోర్డు బెల్లంపల్లి ఏరియా హాస్పిటల్లలో పెట్టి మెడికల్ ఆన్ ఫిట్ కు పెట్టుకున్న వారందరినీ ఆన్ఫిట్ చేసి వారసులకు డిపెండెంట్ ఉద్యోగలు ఇపిస్తాం అని చెప్పి గెలిచి రెండు సంవత్సరాలు గడుస్తున్న సెంట్రల్ వైస్ ప్రసిడెంట్ ఎండీ ఓజియర్, బ్రాంచ్ సెక్రెటరీ నవీన్, ఏరియా ఆర్గనేజర్ ఎస్కె ఇనూస్, ఎస్%&%పీసీ అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ కిష్టస్వామి, ఆర్గనేజర్స్ మహేష్, వేణు, రాజశేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహన దారులు కుటుంబ శ్రేయస్సు కోసమైన హెల్మెట్ ధరించాలి

### జినోమ్ వ్యాలీ ఇన్స్పెక్టర్ గురువయ్య



**శామీర్ పేట్ ( జనంసాక్షి)**ప్రతి ఒక్కరూ వాహనదారులు వాహనం నడిపే టప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ఉండి ప్రాణ హాని జరుగకుండా జాగ్రత్తలు పాటించాలని తుర్కపల్లి జినోమ్ వ్యాలీ ఇన్స్పెక్టర్ సి హెచ్. గురువయ్య అన్నారు. శుక్రవారంరోజు ఉమ్మడి శామీర్ పేట మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు క్యాతం రవి ఆధ్వర్యంలో దాత రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ముజీబుద్దీన్ సహకారంతో విలేకరులకు హెల్మెట్ల వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా జినోమ్ వ్యాలీ ఎస్ హెచ్ ఓ గురువయ్య, శామీర్ పేట డి ఐ రాజు, సబ్ ఇన్స్పెక్టర్ శశివర్ధన్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ ఐ నవీన్ రెడ్డి,రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ముజీబుద్దీన్ లు హాజరయ్యారు. అతిథులను శాలువాలతో సత్క రించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల్లో అత్యధికంగా చనిపోయిన వాళ్లు ద్విచక్ర వాహనదారులేనని అందులో 85శాతం హెల్మెట్ ధరించని వాళ్ళు ఉన్నారని అన్నారు. ద్వి చక్ర వాహనం నడిపే వాళ్ళు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకున్నాక క్లిప్ కూడా పెట్టుకోవాలన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి. సైబర్ క్రైమ్ మీదకుడా అవగాహనా కలిగి ఉండాలి అని జినోమ్ వ్యాలీ ఎస్ హెచ్ ఓ గురువయ్య అన్నారు. ప్రాణాలు పోతే తిరిగి రావు కాబట్టి హెల్మెట్ ధరించండి. రోడ్డు ప్రమాదల్లో 85శాతం హెల్మెట్ ధరించని వారే మృతి చెందుతున్నారని జీనోమ్ వ్యాలీ సి ఐ తెలిపారు. ద్విచక్ర వాహనదారుల ప్రాణాలకు రక్షణ హెల్మెట్ మాత్రమే. సెల్ ఫోన్ మాట్లాడుకుంటూ వాహనం నడుపొద్దని ఎస్ హెచ్ ఓ గురువయ్య అన్నారు. కొద్ది దూరమని హెల్మెట్ పెట్టుకోరు అది కూడా ప్రమాదమే కొద్దీ దూరమైనా చాలా దూరమైనా హెల్మెట్ ధరించాలి. ప్రాణాలు చాలా విలువైనవి పోతే తిరిగి రావు కాబట్టి తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి. ట్రాఫిక్ రూల్స్ పై చాలా వీడియోలు చేసిన మీరు చూడండి లింక్ పంపుతా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి. రాంగ్ రూట్లో ప్రయాణం చేయొద్దు. సైబర్ క్రైమ్, ట్రాఫిక్ రూల్స్ పై ప్రతిఒక్కరు అవగాహనా కలిగి ఉండాలి లొన్లు ఆన్లైన్లో తీసుకోవద్దు ఏ పి కే అప్స్ ఓపెన్ చేయొద్దని తెలిపారు. విలేకరులకు హెల్మెట్లు బహుకరించే అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు అని ముజిబ్ అన్నారు. చౌరస్తాల వద్ద సిగ్నెల్స్ ఏర్పాటు చేయ్యాలని కాంగ్రెస్ పార్టీ తరపున నివేదికలు గతంలో పంపాము. సమాజ శ్రేయస్సు కోసం నా తరపున ఎలాంటి సహకారం కావాలన్నా నేను చేస్తానని అన్నారు. విలేకరులకు గ్రూపు ఇన్సూ రెన్స్ చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎస్ ఐ శశివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ...హైవే లో 100 మీటర్ల స్పీడ్ మైంటైన్ చేస్తారు. పెద్దమ్మ కాలనీ చౌరస్తా లో అత్యధికముగా ఆక్సిడెంట్ లు అవుతున్నాయి. గ్రామీణ వాతావరణం ఉంటది ఇక్కడ అందరూ ద్విచక్ర వాహనం మీద బయటకు వెళితే హెల్మెట్ ధరించాలి. సైబర్ క్రైమ్, రోడ్డు ఆక్సిడెంట్ అయితే 1930,1945 నెంబర్లకు డయాల్ చేయ్యండని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, ఉపాధ్యక్షులు పవన్, శేఖర్, కృష్ణ, వెంకట్ రెడ్డి,భూపాల్, కమిటీసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల ఆశాజ్యోతి ముత్తినేని వీరన్న



### అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల మల్లేశం

**మోమిన్ పేట అక్టోబర్ 10 (జనం సాక్షి)**వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరన్న రాష్ట్ర వికలాంగులకు ఆశాజ్యోతి అని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం, జాతీయ వికలాంగుల హక్కుల వేదిక వికారాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మురహరి అన్నారు. ముత్తినేని వీరన్న పుట్టినరోజును పురస్కరించుకొని జాతీయ వికలాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో మోమిన్ పెట్ మండలం, ఎన్కతల గ్రామంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ వికలాంగులకు అనేక సంవత్సరాలుగా అపరిష్కృత సమస్యలు అనేకం ఉన్నాయన్నారు. వాటన్నింటినీ ఇప్పటికే ముత్తినేని వీరన్న దృష్టికి తీసుకెళ్లామని, పరిష్కరించేందుకు సానుకూలంగా స్పందించారని అన్నారు. సమస్యలను సావధానంగా వినడమే కాకుండా, పరిష్కారం కోసం కృషి చేస్తున్న వీరన్న భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. వికలాంగులు ఐక్యమత్యంతో ఎప్పటికప్పుడు సమస్యలపై పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వికలాంగులకు అన్ని రంగాలలో ప్రాధాన్యతనిస్తూ సముచిత స్థానం కల్పించడంతోపాటు వారి సంక్షేమం కోసం సమగ్రమైన విధివిధానాలు రూపకల్పన చేసి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్కతల గ్రామ కార్యదర్శి పోతురాజు బిచ్చయ్య, కార్యనిర్వాక కార్యదర్శి కోళ్ళ రంగారెడ్డి, నాయకులు బోయ వెంకటయ్య, చిన్న జగన్, ప్యాట కిష్టయ్య, మన్నె శ్రీనివాస్, బోయిని నర్సింలు, బోయ లక్ష్మయ్య, మంగలి అనంతమ్మ, ఎర్ర అంజయ్య, మునగాల సంగయ్య, బొడ్డు పాపమ్మ, మోకిల స్వరూప, బొడ్డు ఈశ్వరమ్మ, చెర్ల అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యదర్శి పై తప్పుడు ఆరోపణలు సరికాదు




**దోమ అక్టోబర్ 10 జనం సాక్షి..**దోమ మండల పరిధిలోని రాకొండా గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రవికుమార్ పైన రెండు రోజుల క్రితం ఎంపీడీవో కు ఫిర్యాదు చేసిన ఆరోపణలపై అధికార పార్టీకి మద్దతు చేస్తున్నాడని చేసిన ఆరోపణలు తప్పుడుగా చేశారని శుక్రవారం ఎంపీడీవోకు రాకొండ మాజీ సర్పంచ్ చాపల వెంకటయ్య గ్రామ ప్రజలు కలిసి ఎంపీడివోకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. గ్రామపంచాయతీ నిధుల నుంచి డబ్బును డ్రా చేసి ఇవ్వనందున కార్యదర్శి పైన తప్పుడు నింద వేశారు అని అన్నారు. గతంలో గ్రామపంచాయతీకి ప్రభుత్వం నుంచి ఎంత నిధులు వచ్చాయి నిధులను ఏ పనికి వాడుకున్నారు ఏ పనికి ఎంత వాడుకున్నారు ఒక ఎంబి ఒక పనికి మాత్రమే వర్తిస్తుంది. కానీ కార్యదర్శి పైన తప్పుడు నింద వేసి డబ్బు ఇవ్వనందుకు కార్యదర్శిని బెదిరింపులకు గురి చేయడం జరిగింది అని అన్నారు. గ్రామపంచాయతీ నిధులను దుర్వినియోగం కాకుండా ఎంపీడీవోకు ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు ఎంపీడీవోకు మెమోరడం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చాపల వెంకటయ్య, చాపల లక్ష్మయ్య, మాజీ ఉప కొత్త జంగయ్య,చాపల శ్రీనివాస్ కొత్త చంద్రయ్య,బండి వెంకటయ్య, కొత్త గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు....

# బీసీ రిజర్వేషన్లు కేవలం కాంగ్రెస్ అడిన డ్రామా!

- ఎన్నికలలో ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయాడంలో రేవంత్ సర్కారు విఫలం
- బీఆర్ఎస్ పార్టీ బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి

**బోడుప్పల్ (జనంసాక్షి):** చట్టబద్ధత లేని జీవోలు తీసుకువచ్చి బీసీలను మభ్యపెట్టి రిజర్వేషన్ల పేరిటా బీసీలను మోసం చేసిందని బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఎద్దేవా చేశారు. ఈ మేరకు శుక్రవారం బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అత్యధిక శాతం జనాభాగా ఉన్న బీసీలను తడి బట్టతో గొంతుకోసి మోసం చేశారని అన్నారు. జీవో నెంబరు 9 ద్వారా బీసీలకు రిజర్వేషన్లు ఆచరణకు సాధ్యంకాని విధంగా నాటకాలు అడిబ హుజన సమాజాన్ని మోసం చేశారని మండిపడ్డారు. ఇప్పటికైనా బీసీ సమాజానికి కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**గ్యారెంటీల అమలు ఎక్కడ?:** ఎన్నికలలో అధికారంలోకి వచ్చేందుకు నాడు కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యంకాని,ఆచరణకు సాద్యం కానీ హామీలను ప్రజలకు ఇచ్చి మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ,ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన గ్యారంటీలు ఎందుకు అమలు చేయాడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ లోని అన్ని వర్గాలకు అన్యాయం చేసిన ఘనత రేవంత్ సర్కారు కే దక్కిందని అన్నారు. ఇచ్చిన గ్యారంటీలు అమలు చేసే వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులను, ముఖ్యమంత్రిని,మంత్రులను నిలదీయాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, నాయకులు కాటపల్లి రాంచంద్రారెడ్డి, కాటం రాజారెడ్డి, ఉప్పరి విజయ్,కామగళ్ల నరసింహ, కొత్త రవిగౌడ్,తాల్కా శత్రజ్ఞా తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలు పాటించాలి

- ఎంఈవో కస్నా నాయక్



**మహేశ్వరం,అక్టోబర్ 10 (జనంసాక్షి):** మహేశ్వరం మండలంలోని ప్రైవేట్ పాఠశాలు ప్రభుత్వ నిబంధనలను పాటించడం లేదని మహేశ్వరం ఎంఈవో కస్నా నాయక్ అన్నారు.శుక్రవారం కోళ్ల పడకల్ గ్రామంలోని శ్రీరామచంద్ర విద్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఎంఈవో కస్నా నాయక్ మాట్లాడుతూ...శ్రీరామచంద్ర విద్యాలయ స్కూల్లో చదువుకునే విద్యార్థులకు తరగతి గదులు ఇరుకుగా ఉన్నాయన్నారు.తరగతి గదులకు తలుపులు కూడా బిగించలేదన్నారు.విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడం లేదన్నారు.స్కూల్లో సెక్యూరిటీ మేజర్స్ ను పాటించట్లేదన్నారు.

## ఇండస్ వ్యాలీ పాఠశాలలో ఓటు హక్కుపై అవగాహన

- విద్యార్థులలో మాక్ పోలింగ్ ద్వారా ప్రజాస్వామ్య చైతన్యం




**కొడంగల్ ,అక్టోబర్ 10 (జనంసాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో ఇండస్ వ్యాలీ పాఠశాలలో విద్యార్థులలో ప్రజాస్వామ్య చైతన్యం పెంచే లక్ష్యంతో, ఎన్నికలు మరియు ఓటు హక్కు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ పాలమూర్ రాజేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, మాక్ పోలింగ్ (అభ్యాస ఓటింగ్) ద్వారా హెడ్ బాయ్ మరియు హెడ్ గర్ల్ ను తాము స్వయంగా ఓటు వేసి ఎన్నుకున్నారు.ఈ చర్య ద్వారా విద్యార్థులకు ఓటింగ్ ప్రక్రియపై సమగ్రమైన అవగాహన కలిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పాలమూర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఓటు అనే రెండక్షరాల పదం దేశ భవిష్యత్తును మార్చగల శక్తి కలిగి ఉంది. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదాలు లేకుండా దేశంలో నివసించే 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరునికి, భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ప్రకారం ఓటు హక్కు కల్పించబడింది అన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు అత్యంత విలువైనది. ఈ తరహా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంపొందుతుంది," అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## హయత్ నగర్ బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి



**హయత్ నగర్, అక్టోబర్ 10 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ పరిధి లోని దసరా గుడి ప్రాంగణం లో బొడ్రాయి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం లో భాగంగా జరిగిన పూజా కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కార్యక్రమాలు చేపట్టాలని వారు కోరారు. తన వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్, మల్లేష్ ముదిరాజ్, బొడ్రాయి ఉత్సవ సమితి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం లో పాల్గొన్న

మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్



**హయత్ నగర్, అక్టోబర్ 10 (జనంసాక్షి):** హయత్ నగర్ గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్టాపన కార్యక్రమం లో భాగంగా బొడ్రాయి ఊరేగింపు కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, బొడ్రాయి ఉత్సవ సమితి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## హైదర్ షాకోట్ లో వృద్ధుడు అదృశ్యం



**రాజేంద్రనగర్, అక్టోబర్10(జనంసాక్షి):** హెయిర్ కటింగ్ సెలూన్ కు వెళ్ళిన వృద్ధుడు అదృశ్యమైన ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు సమాచారం ప్రకారం గండిపేట మండలం హైదర్ షాకోట్ రఘురాం నగర్ కాలనీకి చెందిన విత్తన్ థామస్ (96) 9.10.25న రాత్రి 10 గంటలకు స్థానిక .సెలూన్ కు హెయిర్ కటి ంగ్ కోసం వెళ్ళిన తరువాత తిరిగి ఇంటికి రాలేదని, పలు ప్రాంతాలలో ఎం త వెతికిన ప్రయోజనం లేకపోవడంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వృద్ధుడి ఆచూకీ తెలిసిన వాళ్ళు నార్సింగి పోలీసులకు సమాచారం అందజేయాలని తెలియజేశారు.

## పేద విద్యార్థులకు చేయూత నివ్వడం అభినందనీయం

**చేవెళ్ల, అక్టోబరు 10 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయమని చేవెళ్ల మండల విద్యాధికారి ఎల్.పురందాస్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండలంలోని ఎన్కెపల్లి ప్రభుత్వ పాఠశాల పని చేస్తున్న ఉపాధ్యాయురాలు కమల, ఆమె భర్త మనోహర్ లు పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బట్టలు, బూట్లను మండల విద్యాధికారి పురందాస్ చేతులు మీదుగా పంపిణి చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...దాతలు ముం దుకు వచ్చి పేద విద్యార్థులకు ఇలాంటి సేవలు అందించడం నిజంగా గొప్ప విషయమన్నారు. ధనం చాలా మంది దగ్గర ఉన్నప్పటికి దానగుణం కొందరిలోనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మునీర్ పాష, గ్రామ కార్యదర్శి రేణు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



## బైరాగిగూడ శివ సాయి నగర్‌లో రూ.22 లక్షలతో అభివృద్ధి పనులు



**రాజేంద్రనగర్, అక్టోబర్ 10 (జనంసాక్షి):** రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో రూ.22 లక్షలతో 1వ వార్డు బైరాగిగూడ, శివ సాయి నగర్ లో అండర్ గ్రౌండ్ సెంట్రల్ డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యాయి. ఈ అభివృద్ధి పనులు స్థానిక కాంగ్రెస్ నాయకుడు హరీష్ గౌడ్ స్థానిక కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. నాయకుడు రాం ప్రసాదరావు, కాలనీవాసులు.. రామ్, రాజు, శివ ,తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పై అవగాహన



**మర్పల్లి అక్టోబర్ 10 (జనంసాక్షి):** సమాచార హక్కు చట్టం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకొని చట్టం ద్వారా ప్రయోజనం పొందాలి అన్నదే సమాచార హక్కు చట్టం యొక్క ముఖ్య ఉద్దేశమని మర్పల్లి తహసిల్దార్ పురుషోత్తం అన్నారు. శుక్రవారం మర్పల్లి తహసిల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పురుషోత్తం మాట్లాడుతూ ఈ చట్టం పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ చట్టాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలి. చట్టం వలన కలిగే ప్రయోజనం గురించి ప్రజల్లో పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.

## సంకటహర చతుర్థి సందర్భంగా అన్నదానం



**అల్వాల్, అక్టోబర్ 10(జనంసాక్షి):** విజయ గణపతి దేవాలయం లోతుకుంట అల్వాల్‌లో సంకటహర చతుర్థి శుభ సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంకట చతుర్థి రోజు అన్న ప్రసాద వితరణ ఉంటుందని భక్తులు ఈ సదవ కాశాన్ని ఉపయోగించుకోవాలని నిర్వాహకులు కోరారు ఈ కార్యక్ర మంలో బాబు కన్నా నరహరి అశోక్ సురేందర్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లకు బీజేపీ, బీఆర్ఎస్ అడ్డంకి

### టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్



**మొయినాబాద్ (జనంసాక్షి) :** బీసీల 42 శాతం రిజర్వేషన్ ల ద్రోహి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలేనని టిపిసిసి కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్ పేర్కొన్నార శుక్రవారం నాడుఅన్ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. దేశంలో రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్రలో భాగంగా బీసీలకు అన్యాయం జరుగుతుందని గమనించిన ఆయన దేశవ్యాప్తంగా బిసి గణన నిర్వహించాలని పేర్కొనడం జరిగిందని అన్నారు. అదేవిధంగా పార్లమెంట్ లో చర్చించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ లు ఎంతో అద్భుతంగా నిర్వహించారని పేర్కొన్నారు. అసెంబ్లీలో 42% బీసీల రిజర్వేషన్ లను అన్ని పార్టీలతో ఏక తీర్మానం చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేనని తెలిపారు. క్యాబినెట్ లో ఆమోదించడం జరిగిందని అన్నారు. అన్ని పార్టీలు అసెంబ్లీలో చర్చించి తీర్మానించినప్పటికీని కులగణనకు సమర్పించిన పత్రాలపై గవర్నర్ దానిపై సంతకం చేయకుండా బీజేపీ పార్టీ కన్నుసనులో పనిచేస్తున్నారని ఆరోపించారు. బిల్లుపై సంతకం చేస్తే ఈనాడు ఎన్నికలు ఎంతో సజావుగా జరిగేవని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు ఎంతో ఆదర్శంగా నిలుస్తూ.. బీసీ గణనను చేపట్టి నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. బీసీ కులగణనను అడ్డుకోవడం బీఆర్ఎస్ బీజేపీ పార్టీలకు ప్రజలు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. ఈ పార్టీలకు బీసీ ప్రజల నుంచి అమూల్యం తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బడ జంగయ్య డైరెక్టర్ బాబన్న మాజీ సర్పంచులు చేగురి రామకృష్ణ గౌడ్ దూది ప్రవీణ్ మాజీ ఎంపీటీసీ పట్నం రామ్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్ మొయినాబాద్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు బొక్క వెంకటరెడ్డి మైనాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాదాపురం విజయ్ రాజ్ పి ఆఫీసర్ మాజీ ఉపసర్పంచ్ కరుణాకర్ ముదిరాజ్ ఫిరంగి భాస్కర్ ఇమ్మిటి రవీందర్ రెడ్డి, కొత్తపల్లి కృష్ణారెడ్డి చాకలి శ్రీశైలం అమిత్ ఖాన్ తెలుగు వెంకటయ్య ముది అధ్యక్షుడుకామిన జంగయ్య బోలించరు రవీందర్ రెడ్డి ఎండి జహీర్ మోత్కుపల్లి బాలయ్య శివ సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని గద్దె దింపాలి

### సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరు ధర్మేంద్ర




**కాప్రా, అక్టోబర్ 10 (జనంసాక్షి) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోవడానికి దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు,కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరు ధర్మేంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ సామాజిక న్యాయం కోరే శక్తులు, ప్రజాస్వామికవాదులంతా కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకు పోరాటాలకు సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. బీసీల పట్ల బీజేపీ కి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదివ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా :ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

### వ్యక్తిగత ప్రమాద బీమా బాండ్ల పంపిణీ



**కాప్రా, అక్టోబర్ (జనం సాక్షి ) :** జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం టీఎస్ఐఐసి కాలనీలోని కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో చేపట్టిన వ్యక్తిగత ప్రమాద బీమా బాండ్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. వార్త సేకరణలో పాత్రికేయులు తమ ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా బాధ్యతలు నిర్వహిస్తూ సమాజానికి చేదొడు వాదోడుగా నిలుస్తున్నారన్నారు. అయితే విలువలతో పనిచేసిన జర్నలిస్టులకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టులు అన్యాయాన్ని ఎదిరించి పేద ప్రజలకు అండగా ఉండాలని ఆయన సూచించారు. కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులకు వ్యక్తిగత ప్రమాద బీమాను చేయించిన స్థానిక నాయకుడు, పాండాల శివకుమార్ గౌడ్ ను, అలాగే జర్నలిస్టుల సంక్షేమ నిధి కి సహకారాన్ని అందజేసిన మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, స్థానిక నాయకులు రాఘవరెడ్డి, వంజరి ప్రవీణ్ కరిపే, సంఘ సేవకులు బండే గౌడ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కాప్రా ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు ఎమ్మెల్యే బండారి చేతుల మీదుగా బాండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మోతే వెంకటరెడ్డి, మల్కయ్య, పాంజాల శ్రీనివాస్ గౌడ్ , కేసి మోహన్, సత్యనారాయణ, సహదేవ చారి, జ్యోతిర్మయ చారి, చంద్రమౌళి, కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష , కార్యదర్శి ఉల్లోజు శ్రీనివాస్, వేముల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, కోశాధికారి రుద్రగోని నర్సింగ్ గౌడ్, ఉపాధ్యక్షులు ఆదిమూలం శ్రీనివాస్, నటరాజ్, అక్బర్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు శనిగరం అశోక్, జర్నలిస్టులు సాంబశివ, బసంత్ రెడ్డి, బాలరెడ్డి, బాలరాజ్ గౌడ్, సీర శ్రీనివాస్, పవన్ , ప్రశాంత్, ప్రభాకర్ రెడ్డి, చుక్క రమేష్, దాచారం రమేష్, నోముల రమేష్ యాదవ్, సత్యనారాయణ, మైసయ్య , బాలకృష్ణ, దాసారం శ్రీనివాస్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రైతులు ఉద్యాన పంటలపై మరింత ఆసక్తి పెంచుకోవాలి



**చేవెళ్ల, అక్టోబర్ 10 (జనంసాక్షి)** రైతులు ఉద్యాన పంటలను అధికంగా సాగు చేయాలని కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థులు తెలిపారు. శుక్రవారం చేవెళ్ల మండలంలోని పలుగుట్ట గ్రామంలో రైతులు సాగు చేస్తున్న కూరగయాల పంటలతోపాటు పూల సాగును రైతులతో కలిసి యూనివర్సిటీ విద్యార్థులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతులకు హార్టికల్చర్ సమ గ్రాభివృద్ధి మిషన్ తో కలిగే ప్రయోజనాలు వివరించారు. ఈ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సహాయం ప్రభుత్వం ఆందిస్తుందన్నారు. దేశంలో పండ్ల తోటల వ్యవసాయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం, దీనిలో పండ్లు, కూరగాయలు, పూలు, ఔషద మొక్కలు, సుగంధ ద్రవ్యాలు, తోట వృక్షాలు మొదలైన వాటి ఉత్పత్తి ప్రాసెసింగ్, మార్కెటింగ్ అభివృద్ధి చేయడం ప్రధాన ఉద్దేశమని వివరించారు. రైతులు ఉద్యాన పంటల సాగుపై మరింత ఆసక్తిని పెంచుకుని పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వినూత్న, హర్షిత, ప్రేసి, కీర్తన, శివాజీ, మేఘన, మానస, భావన, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు బాచుపల్లి మండలం నాలుగో మహాసభలు




**నిజాంపేట్ సెప్టెంబర్ 10( జనం సాక్షి) :** కుతుబుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ సుందరయ్య భవన్లో శుక్రవారం సిఐటియు బాచుపల్లి మండలం నాలుగో మహాసభలు నిర్వహించారు. మొదట జిల్లా నాయకులు అందరిని ఏం చంద్రశేఖర్ సభా వేదికపై ఆహ్వానించగా, కామ్రేడ్ సంతోష్ అధ్యక్షతన సభ కొనసాగి. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు . కామ్రేడ్ ఎర్ర అశోక్ పాల్గొని మహాసభను ఉద్దేశించి మాట్లాడుతూ సిఐటియు గత మహాసభల అనంతరం మూడు సంవత్సరాలలో నిర్వహించిన కార్యక్రమాలు ఆందోళన పోరాటాలను సమీక్షించుకుని రాబోయే మూడు సంవత్సరాల కాలంలో చేయవలసిన ఆందోళన పోరాటాలను కర్తవ్యాలను నిర్దేశించుకోవడం కోసం ఈ మహాసభలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు అలాగే సిఐటియు అంతిమ లక్ష్యం సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా 1970 సంవత్సరం ఐక్యత పోరాటాల నినాదంతో ఆవిర్భవించిందన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు కార్మికపక్షపాతిగా కార్మిక అభ్యున్నతి కోసం అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. రాష్ట్రంలో దేశంలో అనేక కార్మిక అనుకూల చట్టాలు సాధించటానికి సిఐటియు తను వంతు బాధ్యతగా నిరంతరాయంగా కృషి చేసిందని కొనియాడారు. . నూతనంగా ఎన్నికైన కమిటీ బాచుపల్లి మండలంలో సిఐటియు కార్మిక ఉద్యోగుల సమస్యల పట్ల పోరాటాలు నిర్మించి వారికి కనీస వేతనాలు కాంట్రాక్టు కార్మికుల పర్మినెంట్ కోసం కృషి చేస్తారని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో అన్ని రంగాలకు సంఘాలకు సంబంధించిన కమిటీల నిర్మాణమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. మహాసభను ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బి వెంకట రామయ్య సంఘీభావంగా పాల్గొని మాట్లాడుతూ సిఐటియు నిబద్ధత నిర్మాణ దక్షతతో నే ప్రగతి నగర్ కాలనీ నిర్మాణం జరిగిందన్నారు. ఆనాటి ఆల్విన్ సిఐటియు ఎంప్లాయిస్ నాయకత్వంలో సిఐటియు ఆధ్వర్యంలో దయాకర్ రెడ్డి సారథ్యంలో సహచర కార్మికుల అందరం కలిసి ఆదర్శవంతమైన ప్రగతి నగర్ నిర్మాణం చేయటం జరిగిందన్నారు. కావున కార్మికులందరూ ఐక్యంగా సిఐటియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించటం ద్వారా హక్కుల్ని సాధించుకోవడం సమస్యలను పరిష్కరించుకోవడం సాధ్యమవుతుందని వివరించారు. ప్రస్తుతం నిజాంపేట కార్పొరేషన్ ప్రగతి నగర్ కాలనీ సకల సౌకర్యాలతో , పర్యావరణాన్ని కాపాడుతూ జన సాంద్రతకు అనుగుణంగా అభివృద్ధి చేయటంలో సిఐటియు నేర్పిన క్రమశిక్షణతోనే సాధ్యమైంది అన్నారు. తరువాత నూతన సిఐటియు మండల కన్వీనర్ ఆర్ సంతోష్ మాట్లాడుతూ భవిష్యత్తులో సిఐటియు విస్తరణ లక్ష్యంగా కమిటీ అందర్నీ ఐక్యపరిచి పోరాటాలు నిర్మిస్తామని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని, భవిష్యత్తులో సిఐటియు అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.

మహాసభ వేదికపైకి నాయకులను సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ ఆహ్వానించి ప్రతినిధులకు ఆహ్వానం పలికారు. కామ్రేడ్ ఆర్ సంతోష్ అధ్యక్షత వహించారు. నూతన నూతన కమిటీని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నాయకులు ఐ రాజశేఖర్ ప్రకటించారు. సమన్వయ కమిటీ కన్వీనర్ గా ఆర్ సంతోష్, కమిటీ సభ్యులుగా పి. పెంటయ్య , ఎల్లమ్మ, శ్రీనివాస్, నాగలక్ష్మి, అంజి, కే లక్ష్మి, పి లక్ష్మి, మున్సిపల్ రంగం, భాగ్యలక్ష్మి, సోనీ అంగన్వాడి రంగం, మీనా, వెంకటేశ్వరి ఆషారంగం,ఎం నరసింహ, బాబు నాయక్ ఆటో రంగం, రమేష్ ,విశ్వనాథ్ ఆటో ట్రాలీ, భాస్కర్, సతీష్ బి సి డబ్ల్యూ, పి స్వామి స్ట్రీట్ వండర్స్ నుండి ప్రకటించారు. నూతన కమిటీ బాచుపల్లి మండలంలో సిఐటియు అభివృద్ధికి పునరంకితం కావాలని కాంక్షించారు. మున్సిపల్ యూనియన్ కార్యదర్శి పి పెంటయ్య మహాసభను ఉద్దేశించి ప్రసంగించారు. నాయకురాలు ఎన్ ఎల్లమ్మ వందన సమర్పణ చేశారు. ఈ మహాసభల్లో జిల్లా నాయకులు ఎం శంకర్ సిఐటియు నాయకులు బాల వెంకటేశ్వరరావు, మున్సిపల్ నాయకులు మునిసిపల్ యూనియన్ నాయకులు బాలస్వామి చెన్నయ్య సత్యనారాయణ వెంకన్న శ్రీను మనీ లక్ష్మీ పద్మ వెంకటమ్మ రత్నం తదితర రంగాల సంఘాల నాయకులు కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు.